'స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి'

గొల్లపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోస్కుల జలేందర్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకు లు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలేందర్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల శాఖ అధ్యక్షులు ఆవారి చందు, ఏఎంసీ మాజీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎరవేణి రమేష్, నల్ల శ్యామ్, మారం రాజశేఖర్, మల్లారెడ్డి, నాయకులు బలభక్తుల కిషన్, అశోక్‌రావు, గంగారెడ్డి, నగేష్, మల్లారెడ్డి, గంగాధర్, కోమురయ్య, ఆహ్మాద్ ఆలీ, వెంకటి, జలేందర్, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువు

- రీచుల్లో లభించక లబ్ధిదారుల పరేషాన్
- అర్ధాంతరంగా నిలిచిపోతున్న ఇళ్ల నిర్మాణాలు 8

తీరనున్న ఎంపీడీవోల కొరత

- గ్రూప్-1 సాధించిన వారిలో 8 మంది జిల్లాకు కేటాయింపు
- ఇప్పటికే హైదరాబాద్‌లో నియామక పత్రాల అందజేత
- 15 రోజుల పాటు శిక్షణ
- నూతన అధికారులపై మండల ప్రజల ఆశలు



జగిత్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ పరిపాలనలో కీలక పాత్ర పోషించే మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) కొరత ఎట్టకేలకు తీరనుంది. ఇటీవల గ్రూప్-1లో ఉద్యోగం సాధించిన వారిలో ఎనిమిది మందిని జగిత్యాల జిల్లాకు కేటాయించారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న వీరంతా 15 రోజుల అనంతరం వారికి కేటాయించిన మండలాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. జగిత్యాల జిల్లాకు కొత్తగా కేటాయించిన ఎంపీడీవోల్లో అంజుమ, ఇనగంటి ప్రేమ్‌సాగర్, చిప్ప గణేష్, శ్రీరాం క్రిష్ణ చైతన్య, అలువాల శ్రీకాంత్, మోట్కూరి సురేశ్, పాడి వెంకటప్రసాద్, సుమంత్ ఉన్నారు. వీరందరినీ ఆయా మండలాలకు కేటాయించారు.

భర్తీ కానున్న ఖాళీలు..

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కోసమని గతంలో పలు మండలాల్లో పంచాయతీ అధికారులు, మండల కార్యాలయ సూపరింటెండెంట్లకు ఎంపీడీవోలుగా తాత్కాలిక పదోన్నతులు కల్పించి పాలన నెట్టుకొస్తున్నారు. ఉపాధిహామీ, పింఛన్ల పంపిణీ, ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణ ఇతరత్రా పనులన్నీ ఎంపీడీవోల ఆధ్వర్యంలో కొనసాగుతాయి. దీనికి తోడు సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనులను ఇతరత్రా పనులను ఈ అధికారులే పర్యవేక్షించాల్సి ఉంటుంది.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పర్యవేక్షణ..

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తూ తరచూ నివేదికలు పంపాల్సి ఉంటుంది. మండలాల్లో ఏర్పాటు చేసిన పిర్యాదుల విభాగాలను సమీక్షించాలి. కీలకమైన బాధ్యతలను నిర్వర్తించే ఈ పోస్టులు జిల్లాలో ఖాళీగా ఉండడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. తాజాగా కొత్త పోస్టుల కేటాయింపుతో సమస్య దూరం కానుందని భావిస్తున్నారు.

జిల్లాలో ఖాళీలు ఇలా..

జిల్లాలోని 20 మండలాల్లో కొత్తగా ఏర్పడిన భీమారం, ఎండపల్లి మండలాలకు ఇంకా ఎంపీడీవో పోస్టులు మంజూరు కాకపోవడంతో అక్కడ ఇన్‌చార్జీలతో నెట్టుకొస్తున్నారు. మిగిలిన 18 మండలాల్లో 8 చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇక్కడ ఇన్‌చార్జి అధికారులు పనిచేస్తున్నారు. మిగిలిన మండలాల్లో రెగ్యులర్ అధికారులు ఉన్నారు. జిల్లాలో వెల్గటూరు, బుగ్గారం, సారంగాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మేడిపల్లి, పెగడపల్లి మండలాల్లో ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆయా మండలాలకు కేటాయింపు

జిల్లాకు కేటాయించిన కొత్త ఎంపీడీవోలకు ఆయా మండలాలను కేటాయిస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కొత్త ఎంపీడీవోలు హైదరాబాద్‌లో శిక్షణలో

మిగతా 8వ పేజీలో

కొత్త ఎంపీడీవోల రాకతో ఖాళీలు భర్తీ

గౌతమ్‌రెడ్డి, జడ్పీ సీఈవో



జిల్లాకు ఎనిమిది మంది కొత్త ఎంపీడీవోలను ప్రభుత్వం కేటాయించింది. గ్రూప్-1లో ప్రతిభ కన బరిచి ఉద్యోగం సాధించిన పలువురు అభ్యర్థులకు ఎంపీడీవో పోస్టులు కేటాయించారు. ప్రస్తుతం వారంతా హైదరాబాద్‌లో శిక్షణలో ఉన్నారు. కొత్త ఎంపీడీవోలకు మండలాల కేటాయింపు పూర్తయింది. శిక్షణ అనంతరం వారికి కేటాయించిన మండలాల్లో కొత్త ఎంపీడీవోలు బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో జిల్లాలో ఎంపీడీవోల ఖాళీల సమస్య తీరనుంది.


44 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం

- అజ్ఞాతాన్ని వీడిన మల్లోజుల వేణుగోపాల్‌రావు
- దళ సభ్యుడి నుంచి పొలిట్ బ్యూరో వరకు.. ఎదిగిన విప్లవ నేత

మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అజ్ఞాతాన్ని వీడారు. మంగళవారం 60 మంది సహచరులతో కలిసి మహారాష్ట్ర గడ్చిరోలిలో పోలీసులకు లొంగిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన జ్ఞాపకాలను ఉమ్మడి జిల్లా వాసులు నెమరువేసుకుంటున్నారు.. అన్న మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీని స్ఫూర్తిగా తీసుకున్న వేణుగోపాల్‌రావు 1981లో పీపుల్స్‌వార్‌లో చేరారు. అనంతరం అంచలంచెలుగా ఎదిగారు. సాహిత్యాభి రుచి ఉన్న వేణుగోపాల్‌రావు సాధన అనే కలం పేరిట కవిత్వం రాసేవారు. ఉద్యమంలోకి వెళ్లిన తన కుమారులను చూడాలని కోటేశ్వర్‌రావు, వేణుగోపాల్‌రావు తల్లి మల్లోజుల మధురమ్మ జీవితాంతం ఎదురు చూశారు. 2011లో కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. 2022 అక్టోబరులో మల్లోజుల మధురమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. 44 ఏళ్ల క్రితం ఉద్యమంలోకి వెళ్లిన వేణుగోపాల్‌రావు ఇప్పటివరకు ఇంటి ముఖం చూడలేదు. ప్రస్తుతం ఆయన పోలీసులకు లొంగిపోవడాన్ని కుటుంబసభ్యులు స్వాగతిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6



మల్లోజుల వేణుగోపాల్ రావు (ఫైల్)



అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అత్యవసరం ఉన్న చోట పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో వివిధ వార్డులలో జనరల్ ఫండ్‌తో చేపట్టిన రోడ్డు డ్రైనేజి పనులు వర్షాల వల్ల నిలిచి పోయాయని ఆ పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, ఈఈ సంపత్, డీఈలు ఆనంద్, వరుణ్, ఏఈలు శరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు అందించాలి: మాజీ మంత్రి జీవన్ రెడ్డి



చెడిపోయిన మోటార్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

బీర్‌పూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద చెడిపోయిన మోటార్లను వెంటనే బాగు చేయించి రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలో పర్యటించిన ఆయన చిన్న కొల్వాయి గ్రామం గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ఇరిగేషన్‌ను పరిశీలించారు. పంపులలో పేరుకపోయిన ఇసుకను తొలగించి మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. పంట పొలాలు ఎండిపోతే దానికి అధికారులే కారకులవుతారని అన్నారు. ఈ సమస్యనుపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరించారు. అదేవిధంగా రోళ్లవాగు ప్రాజెక్టులకు నవంబరు వరకు షెటర్ బిగించాలని, కొల్వాయి గ్రామంలోని శనిగకుంటపైపు కలెక్షన్ కలిపి రైతులకు సాగు నీరుల అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్, నాయకులు జితేందర్ యాదవ్, ముక్క శంకర్, నవీన్‌రావ్, మల్లారెడ్డి, నర్సయ్య, శంకర్, గోపి తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాలకు ప్రొజెక్టర్ విరాళం

మేడిపల్లి, అక్టోబరు 14: మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు డిజిటల్ బోధనా సౌకర్యం కోసం వల్లంపల్లి మాజీ సర్పంచ్ వెల్మ సమత- నవీన్‌రెడ్డి మన ఊరు ఫౌండేషన్ అద్వర్యంలో ప్రొజెక్టర్‌ను అందజేశారు. ప్రభుత్వ కళాశాలలు కార్పొరేటు కళాశాలలకు దీటుగా బోధన అవదిచాలని అకాంక్షించారు. అయన వెంట చేపూరి నాగరాజు, నర్సరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



దోమలకుంటలో చిన్నారులతో కలసి ప్రతిజ్ఞ చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

పెగడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీఓ అరవింద పేర్కొన్నారు. మంగళవారం పెగడపల్లి మండలంలోని దోమ లకుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీడీపీఓ అరవింద మాట్లాడుతూ గర్భవతులు, తల్లులు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం, ఆహార పదార్థాలను భుజించి ఆరోగ్యంవంతంగా ఉండాలన్నారు. ప్రొటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అటు తల్లులతో పుట్టబోయే బిడ్డకు సైతం ఉప యోగపడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి చిన్నారులు, తల్లుల చేత మొక్కలు నాటి సంరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

● **రాయికల్:** రాయికల్ పట్టణంలోని 3, 7వ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ మాస వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పౌష్టికాహారం ప్రాముఖ్యతపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ద్వారా పండించే ఆకు కూరలు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలన్నారు. గర్భిణీలు టీటీలను తప్పనిసరిగా వేయించుకోవాలని, అవసరమైతే 102, 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీ రోజుకు కనీసం 2 గంటలు విశ్రాంతి తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు వనిత, రజిత, ఏఎన్ఎం విజయలక్ష్మి, జుబేదా ఫాతిమా, ఆశవర్కర్లు వసంత, విజయలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

● **మెట్‌పల్లి రూరల్:** వ్యక్తిగతతో పాటు పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మహిళా శిశు సం క్షేమ శాఖ సూపర్‌వైజర్ షమీంసుల్తానా అన్నారు. పోషణ్ మమ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వేంపేట గ్రా మంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని కిశోర బాలికలకు ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ షమీంసుల్తానా మాట్లాడు తూ పిల్లలలో, మహిళలో పోషణ, ఆరోగ్య ప్రయోజనాల కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య విద్య ప్రాముఖ్యత, పౌష్టికాహార లోపాన్ని నివారించడం, రక్తహీనత, వంటి కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్‌వాడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచయాతీ కార్యదర్శి అశోక్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు జయ, అరుణ, రాజేశ్వరి, గంగాజల, కిశోర బాలకులు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి ఎంపీడీవో బదిలీ

పెగడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి బదిలీ అయ్యారు. ఏడాదిన్నర కాలంగా పెగడపల్లి ఎంపీడీఓగా పని చేసిన శ్రీనివాస్ రెడ్డిని కరీంనగర్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పెగడపల్లి మండలానికి ఎంపీడీఓగా ఎవరిని నియమించలేదు.

'మంచి అలవాట్లను అలవర్చుకోవాలి'

జగిత్యాల అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంచి అలవాట్లతో భవిష్యత్‌ను సుఖమయం చేసు కోవాలని నాన్ కమ్యూనల్ డిసేజెస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన అన్నారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ మరియు మానసిక ఆరోగ్యం వారోత్సవాలలో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాంప్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన మాట్లాడుతూ పిల్లలు యుక్త వయసులో చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. సిగరేట్, గుట్కా, పాన్‌మసాలాలు వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. నెల రోజుల కార్యక్రమంలో వీలయినంత మంది యువతీ యువకుల్లో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మానసిక వైద్యురాలు డాక్టర్ డింపుల్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావద్దని ఏదైనా సమస్యలు ఉంటే 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాత్‌రెడ్డి, కోఆర్డి నేటర్ మురళీధర్, శ్యాం సుందర్ పాల్గొన్నారు.

జడ్పీ జీపీఎఫ్ దరఖాస్తులు స్వీకరించాలి

అదనపు కలెక్టర్‌కు తపస్ బాధ్యుల వినతి



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న తపస్ బాధ్యులు

జగిత్యాల అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత నెల రోజులుగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్లు ఫైనల్ సెటిల్మెంట్ తదితర దర ఖాస్తులను స్వీకరించడం లేదని, వెంటనే సంబంధిత అధికారులు ఉపాధ్యాయుల స్వీకరించి, నిదులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భోనగిరి దేవయ్య, బోయిని పెల్లి ప్రసాద్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌ను ఈ విషయమై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల రోజులుగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో దరఖాస్తులు స్వీకరించడం లేదని వారు ఆవే దన వ్యక్తం చేశారు. ఫలితంగా జిల్లాలో ఉపాధ్యాయులు తాము దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే సమస్య పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి గాలికుంటు నిరోధక టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకోసారి ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు నాలుగు నెలల వయస్సు దాటిన పశువులకు వేయించాలని ప్రజలకు సూచించారు. జగిత్యాల జిల్లాలో ఉన్న 85,200 పశువులకు అక్టోబరు 15 నుంచి నవంబర్ 14వరకు అన్ని గ్రామాల్లో టీకాలు వేయబడునని తెలిపారు. ఈ టీకాల ప్రారంభంను జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మెగా క్యాంప్‌ను బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రకాష్ తెలిపారు.

● **కథలాపూర్:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15 నుంచి వచ్చే నెల 10 దాకా పశువుల్లో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారులు అంకం శ్రీనివాస్, దివ్యశ్రీ తెలిపారు. 15న దుంపెట, 16న తుర్తి, 17న భూషణరావుపేట, 18 సిరికొండ, 20న గంభీర్‌పూర్, 21న ఊట్‌పల్లి, 23న తాండ్ర్యాల, 24న తక్కళ్ళపల్లి, 25న దూలూరు, 27న పోతారం, 28న బొమ్మెన, 30న ఇప్పపల్లి, 31న చింతకుంట, నవంబరు 1న కథలాపూర్, 2న చింతకుంట, 3న కలికోట, 4న రాజారాం తండా, 6న పోసానిపేట, 10న అంబారిపేట గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగిత్యాలరూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):జగిత్యాలలోని టీఆర్‌నగర్ 33 బై కేవీ సబ్‌స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నందువల్ల ఆయా సబ్‌స్టేషన్ పరిధిలోని టీఆర్‌నగర్, ధరూర్, నర్సింగాపూర్, వంజరిపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తామని ఏఈ శ్రీధర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు పట్టుకున్న పీడీఎస్ బియ్యం

కరీంనగర్ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లిలో ఓ ఇంట్లో నిల్వ చేసిన 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి వివరాల ప్రకారం.. దుబ్బపల్లిలోని కర్రె గంగారాం కొంత కాలంగా మహారాష్ట్రలోని పౌల్ట్రీ ఫాంలకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న సీఐ కొద్ది రోజులుగా నిఘా ఏర్పాటు చేశారు. పక్కా సమాచారంతో సోమవారం దుబ్బపల్లిలోని గంగారాం ఇంట్లో సోదాలు చేశారు. 629 బస్తాలలో 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వలు గుర్తించారు. ఇంటి యజమాని గంగారాంను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. గంగారం కరీంనగర్ చుట్టుపక్కల ప్రజల వద్ద తక్కువ ధరకు పీడీఎస్ బబియ్యం సేకరిస్తున్నట్లు, నెలకు 200 క్వింటాళ్లు జమచేసి లారీ ద్వారా మహారాష్ట్రకు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు సీఐ తెలిపారు. 300 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి పౌరసరఫరాలశాఖ అధికారులకు అప్పగించినట్లు, నిందితుడు గంగారంపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం పట్టుకున్న సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై నరేష్, సిబ్బందిని సీపీ గౌస్ ఆలం అభినందించారు.

చిట్‌ఫండ్ సిబ్బంది వేధింపులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): డబ్బులు చెల్లించాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ వ్యక్తి ఇంటికి ఓ చిట్ ఫండ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు మంగళవారం చేరుకుని వేధింపులకు దిగారని స్థానికులు పేర్కొన్నారు. ఇంటి ఎదుట సిబ్బంది వ్యవహరించిన తీరుపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. నిబంధనల మేరకు బాధితుడి నుంచి డబ్బులు వసూలు చేసుకోవాలని ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురి చేయకూడదని పోలీసులు సూచించారు. ఇంటి ఎదుట గొడవకు దిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాంతో చిట్ ఫండ్‌కు చెందిన వ్యక్తులు అక్కడ నుంచి వెళ్లిపోయారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

- 24మందికి జరిమానా



వివరాలు వెల్లడిస్తున్న ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు

కోల్‌సిటీ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందికి రూ.48వేల జరిమానా, ఒకరికి మూడు రోజుల జైలు శిక్షను గోదావరిఖని రెండవ అదనపు న్యాయమూర్తి వెంకటేష్ గురువ విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బీ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ రెండోసారి పట్టుబడగా అతనికి మూడు రోజుల జైలు శిక్ష విధించి కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

44 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం

అజ్ఞాతాన్ని వీడిన మల్లోజుల వేణుగోపాల్‌రావు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర కమిటీ సభ్యుడు, సెంట్రల్ మిలిటరీ కమిషన్ మెంబర్, అధికార ప్రతినిధి, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ చీఫ్ మల్లోజుల వేణుగోపాల్ అలి యాస్ సోనూ దాదా, అభయ్, భూపతి 44 ఏళ్ల అజ్ఞాతాన్ని వీడారు. ఆయనను పెద్దపల్లి పెద్దన్నగా ఈ ప్రాంత ప్రజలు భావిస్తారు. మంగళవారం రాష్ట్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, రూపేష్, పలువురు డివిజనల్ కమిటీ సభ్యులు 60 మంది మావోయిస్టులతో కలిసి మహారాష్ట్ర గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు.

వరుస లేఖలతో కలకలం

రెండు నెలలుగా పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ మల్లోజుల విడుదల చేసిన లేఖలు కలకలం రేపాయి. ఆ లేఖలకు ప్రతిగా రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్, కేంద్ర కమిటీ సభ్యులు కట్ట రాంచంద్రా రెడ్డి, సత్యనారాయణరెడ్డి సాయుధ పోరాటాన్ని వీడేది లేదంటూ స్పష్టం చేశారు. ఆ తర్వాత మల్లోజుల వరుసగా లేఖలు విడుదల చేయడంతో ఆయన లొంగిపోవడం ఖాయమని అంతా భావించారు. వారం రోజుల క్రితమే ఆయన హైదరాబాద్ పోలీసులకు లొంగిపోయారనే వార్తలు వెలువడ్డాయి. వేణుగోపాల్‌రావు సోదరుడు కోటేశ్వర్‌రావు విప్లవోద్య



మల్లోజుల వేణుగోపాల్‌రావు (ఫైల్)

దళ సభ్యుడి నుంచి పొలిట్ బ్యూరో వరకు

మంలోనే అమరుడయ్యారు. ఆ సమయంలో 'అమ్మ.. నేను పారి పోను, ప్రజల కోసం ప్రాణం ఇస్తా..' అని అన్న వేణు గోపాల్‌రావు అనూహ్యంగా పోలీసులకు లొంగి పోవడం చర్చనీయాంశంగా మారింది. నిన్ను చూడాలంటూ.. పలు సార్లు కోరిన వేణుగోపాల్‌రావు తల్లి మల్లోజుల మధురమ్మ 2022 అక్టోబరులో అనారోగ్యంతో మృతి చెందింది. ఆ సమయంలో ఆయన వస్తాడని పలువురు భావించారు.

కోటన్న స్ఫూర్తిగా..

పెద్దపల్లి పట్టణానికి చెందిన మధురమ్మ, వెంకటయ్య దంపతులకు మూడో సంతానంగా 1956 మే 10వ తేదీన మల్లోజుల వేణుగోపాల్ రావు జన్మించారు. పెద్దన్న ఆంజనేయులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలు, భూస్వాములు, పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సోదరుడు మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ 1975లోనే కొండపల్లి సీతరామయ్య నాయకత్వంలో ఏర్పడిన సీపీఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్‌లో చేరారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకున్న వేణుగోపాల్ రావు 1981 ప్రాంతం లో అడవిబాట పట్టారు. పెద్దపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. 1977-78లో పెద్దపల్లి ఐటీఐలో రేడియో టీవీ కోర్సును అభ్యసించారు. అనంతరం బసంత్‌నగర్‌లో గల సిమెంట్ ఫ్యాక్టరీలో అప్రెంటీస్‌షిప్ చేశారు. ఆ తర్వాత బీకాం చదివారు.

అజ్ఞాతంలో అగ్ర నేతలు..

పెద్దపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు ఉద్యమానికి కీలకంగా నిలిచిన ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అగ్రనేతలు పార్టీలో కొనసాగుతున్నారు. కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలోని పీపుల్స్‌వార్ పార్టీలో ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున యువకులు చేరారు. పెద్దపల్లికి చెందిన మల్లోజుల కోటేశ్వర్ రావు, మల్లోజుల వేణుగోపాల్ రావు, బీర్‌పూర్‌కు చెందిన ముప్పాల లక్ష్మణ్‌రావు, కొత్తగట్టుకు చెందిన నల్లా ఆదిరెడ్డి, జగిత్యాలకు చెందిన శీలం నరేష్, కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి, మంథని శాస్త్రులపల్లికి చెందిన మల్ల రాజిరెడ్డి, మంగపేటకు చెందిన బుర్ర చిన్నన్న, దమ్మక్కపేటకు చెందిన ఏకే కొమురయ్య, గూడెం ప్రసాద్, వడుకాపూర్‌కు చెందిన పుల్లూరి ప్రసాదరావు, పద్మక్క ఇలా అనేక మంది కుటుంబాలను వదిలి అడవి బాట పట్టారు. కొండపల్లి సీతరామయ్య తర్వాత పీపుల్స్‌వార్ ప్రధాన కార్యదర్శిగా కేంద్ర కమిటీ ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి నియమితులయ్యారు. 2004లో సీపీఐ మావోయిస్టు పార్టీ ఆవిర్భావానికి ముందు 15 ఏళ్ల పాటు గణపతి కార్యదర్శిగా కొనసాగారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా 2004 నుంచి 2018 వరకు పని చేశారు. ఈ ఏడాది మేలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఉద్యమ ప్రస్థానంలో పలువురు అమరులయ్యారు. పొలిట్ బ్యూరో సభ్యుడు ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, కేంద్ర కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు.



అంచలంచెలుగా ఎదిగి..

మల్లోజుల వేణుగోపాల్ పీపుల్స్‌వార్, మావోయిస్టు పార్టీల్లో అంచలంచెలుగా ఎదిగారు. 1981లో పీపుల్స్‌వార్‌లో ఏటూరు నాగారం దళ సభ్యుడిగా చేరారు. 1982లో మహదేవపూర్ పోలీసులు అరెస్టు చేశారు. 1983లో విడుదలైన తర్వాత తిరిగి దళంలోకి వెళ్లారు. 1993లో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సెక్రెటరీగా, 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్ని కయ్యారు. పశ్చిమ కనుమలకు ఇరువైపులా కొత్త గెరిల్లా జోన్ ఏర్పాటు చేసేందుకు వేణుగోపాల్‌రావుకు పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. 2007 నుంచి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేస్తున్నారు. 2010 ఏప్రిల్‌లో దంతేవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతిచెందిన ఘటనకు ప్రధాన సూత్రధారి వేణుగోపాల్ అని చెబుతారు. అదే ఏడాది కేంద్ర అధికార ప్రతినిధిగా నియమించారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా వేణుగోపాల్ బాధ్యతలు నిర్వహించారు. అభయ్ పేరిట లేఖలు విడుదల చేసేవారు. లాల్‌గఢ్ ప్రాంత ఉద్యమానికి, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా నాయకత్వం వహించారు. ఆయన సహచరి సిడాం విమలచంద్ర అలియాస్ తారక్క అలియాస్ వత్సల జనవరి 1న మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోయారు. సాహిత్యాభిరుచి ఉన్న వేణుగోపాల్ సాధన అనే కలం పేరిట కవిత్వం రాసే వారు.

జనజీవన స్రవంతిలోకి రావడం ఆనందంగా ఉంది..

- మల్లోజుల దిలీప్ శర్మ, వేణుగోపాల్ సోదరుడి కుమారుడు



మా బాబాయ్ అడవులను వీడి జన జీవన స్రవంతిలో కలవడం ఆనందంగా ఉంది. ఆయన ఎలా ఉంటారో ఇప్పటి వరకు నేను చూడ లేదు. ఆయన జన జీవన స్రవంతిలో కలవడాన్ని కుటుంబసభ్యులందరం స్వాగతిస్తున్నాం..

ఏసీబీ వలలో సర్వేయర్

- 3 ఎకరాల భూమి సర్వేకోసం రూ. 30 వేల లంచం
- సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయంలో పట్టివేత



సర్వేయర్ వేణుగోపాల్, అసిస్టెంట్ సూర్యవంశీ



మాట్లాడుతున్న ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో అవినీతి అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న మేడిశెట్టి వేణుగోపాల్, ప్రైవేట్ అసిస్టెంట్ సూర్యవంశీ మంగళవారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇరుకుల్ల ప్రవీణ్ చిన్న బోనాలలో ఉన్న తన 3 ఎకరాల భూమి సర్వే నిమిత్తం సర్వేయర్ వేణుగోపాల్‌ను సంప్రదించారు. అయితే సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వడానికి వేణు ఏకంగా రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. ఈ మేరకు సోమవారం మూడు ఎకరాల భూమి సర్వే అయ్యాక ప్రవీణ్ మొదటగా రూ. 10 వేలు లంచం ఇచ్చాడు. మంగళవారం సర్వేయర్ ఫోన్ చేసి బ్యాలెన్స్ ఇస్తే రిపోర్ట్ ఇస్తా అని చెప్పడంతో సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయానికి ప్రవీణ్ వెళ్లి సర్వేయర్‌కు రూ.20 వేలు లంచం ఇస్తుండగా ప్రైవేట్ అసిస్టెంట్ సూర్య వంశీకి ఇవ్వమని చెప్పగానే ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరిని పట్టుకున్నారు. సర్వేయర్ వేణుగోపాల్, అసిస్టెంట్ సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ సర్వేయర్‌పై గతంలోనూ పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం బుధవారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఏసీబీ అధికారులు దాడులు మిగతా శాఖల అధికారులను కుదిపివేసింది.

కిరాణా దుకాణాల్లో పోలీసులు సోదాలు



కిరాణ దుకాణంలో పరిశీలిస్తున్న ఎస్ఐ లక్ష్మణ్

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండల కేంద్రంలోని కిరాణ దుకాణాల్లో ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని పోలీసులు మంగళవారం సోదాలు నిర్వహించారు. సారా తయారీకి వినియోగించే ముడి సరుకులు, గడువు ముగిసిన తిను బండారాలను విక్రయిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు జరిపారు. సరుకులు, ఇతర వస్తువుల అమ్మకాలకు సంబంధించిన వివరాల పట్టికలు కొనసాగిస్తున్నారా..? అని నిర్వాహకులను ప్రశ్నించారు. దుకాణంలో విక్రయించే వస్తువు వివరాలను నమోదు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా ముడి సరుకులు, జీరో వ్యాపారాలు నిర్వహిస్తే తమకు ప్రజలు సమాచారం అందించాలని కోరారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. వ్యాపారులు నిబంధనలను ఉల్లఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ లక్ష్మణ్ హెచ్చరించారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మంథని, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామశివారులో ఇటుక బట్టి పరిసరాల్లో స్వర్ణపల్లి గ్రామానికి చెందిన ఉక్కు మహేష్(25) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇటుక బట్టీలో మోటారు మరమ్మతు కోసం సోమవారం సాయంత్రం మహేష్ అక్కడికి వచ్చాడు. పని అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన మహేష్ నీటి సంప్‌లో పడి మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే బహిర్భూమికి వెళ్లిన క్రమంలో ఫిట్స్ వచ్చి సంప్‌లో పడి చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి



బావు కొమురయ్య

సుల్తానాబాద్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు శాస్త్రినగర్‌లో రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో మృతి చెందాడు. పూసాల గ్రామానికి చెందిన బావు కొమురయ్య(79) మంగళవారం మధ్యాహ్నం శాస్త్రినగర్‌లో గల ఒక బ్యాంకులోకి వెళ్లి డబ్బులు డ్రా చేసుకుని తిరిగి రోడ్డు దాటుతున్నాడు. ఆర్టీసీ బస్సు అతన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వృద్ధుడు తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి నలుగురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు. కుటుబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మంటలు

వేములవాడ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో ఎయిర్‌టెల్ సెల్ టవర్‌కు మంటలు వ్యాపించిన సంఘటన వేములవాడ మండలం అనుపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్థరాత్రి ఎయిర్‌టెల్ సెల్ టవర్‌కు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన స్థానికులు ఆర్పివేసినట్లు తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు

చందుర్తి అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఏఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కిష్టంపేట గ్రామంలో పోలీసులను చూసి ఇసుక ట్రాక్టర్‌ను వదిలేసి పారిపోయిన కోనరావుపేట మండలం మామిడిపల్లికి చెందిన సద్దుల, అలియాస్ పత్తి పవన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

బావిలో పడి యువకుడి మృతి



వల్లెపు రాకేష్(ఫైల్)

సైదాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలోని గొడిశాల గ్రామానికి చెందిన వల్లెపు సంపత్ -పద్మల కుమారుడు వల్లెపు రాకేష్(25) అనే యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న రాత్రి రాకేష్ సినిమాకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తమ బంధువులు, చుట్టుపక్కల ఇళ్లలో వెతికారు. రాకేష్ ఆచూకీ తెలియక పోవడంతో ఈ నెల 13న రాకేష్ కనపడడం లేదని సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం గొడిశాల గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో రాకేష్ మృతదేహం లభ్యమైందని తెలిపారు. తమ కొడుకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో జారి పడి మృతి చెందాడని రాకేష్ తండ్రి వల్లెపు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సీహెచ్ తిరుపతి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మానేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను తీగల గుట్టపల్లి రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లికి చెందిన కొత్తూరి రాజ్‌కుమార్, కొమురయ్య, సంపత్, అరవింద్, ఏలవేని వేణుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు

వేములవాడ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని తిప్పాపురం శివారు ప్రాంతంలో మంగళవారం వాగులో నుంచి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను రైతులు అడ్డుకున్నారు. కొద్ది రోజులుగా తిప్పాపురం వాగులో నుంచి వందలాది ట్రాక్టర్ల ఇసుక తరలిస్తూ చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని రైతులు వాపోయారు. గుడి అభివృద్ధికి స్మశాన వాటిక ఇసుకను తరలించడం సరికాదని అన్నారు. వందలాది ట్రాక్టర్ల ఇసుక తరలించడం ఈ ప్రాంత రైతులకు ఎంతో నష్టాన్ని కలిగిస్తుందని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి తకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరారు.

భూ తగాదాలతో పత్తి పంట ధ్వంసం



ధ్వంసం చేసిన పత్తి పంటతో కిషన్ నాయక్ దంపతులు

ధర్మారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): భూ తగాదాలతో రెండు ఎకరాల పత్తి పంటను ధ్వంసం చేసిన ఘటన ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. మండలంలోని లంబాడితండా (బి) గ్రామస్థుడైన ఇస్లావత్ కిషన్‌నాయక్ 15 సంవత్సరాలుగా బొమ్మరెడ్డిపల్లి శివారులోని సర్వే నంబర్ 679లో దాదాపు 3 ఎకరాల భూమి సాగు చేస్తున్నాడు. సర్వే నంబర్ 679 ఆనుకొని ఉన్న 680 సర్వే నంబర్‌లో బంజేరుపల్లి గ్రామానికి చెందిన కుర్మ, యాదవ కుటుంబాలకు చెందిన దాదాపు 100 ఎకరాల పట్టా భూమి ఉంది. కాగా 679 సర్వే నంబర్‌లో ఇస్లావత్ కిషన్ నాయక్ సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమి కూడా 680 సర్వే నంబర్‌కు సంబంధించిన పట్టా భూమి అంటూ పలుమార్లు గొడవలు జరిగాయి. ఈ విషయమై ఇరువర్గాలు జూలైలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా పెద్ద మనుషుల సమక్షంలో సర్వే చేయించి భూమి సర్దుబాటు చేసుకుంటామని ఒప్పందపత్రం రాసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం భూమి వద్ద పత్తిచేను, బీర పంటలకు సాగు పనులు చూసుకొని సాయంత్రం వరకు ఇంటికి వచ్చామని, సోమవారం మధ్యాహ్నం వెళ్లి చూసే సరికి 2 ఎకరాల పత్తి పంటతో పాటు 20 గుంటల బీర తోట కోసేసి ఉందని కిషన్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై బంజేరుపల్లిలోని కొందరు పేర్లు పేర్కొంటూ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు కిషన్ నాయక్ పిర్యాదు చేశారు. భూ తగాదా పెద్ద మనుషుల సమక్షంలో ఉండగా ఇలా చేతికొచ్చిన పంటను కోయడం దారుణమని రైతు రోదించాడు. పత్తిపంట కోయడంతో తనకు లక్షా అరవై వేల రూపాయల నష్టం జరిగిందని, పంట నష్టం చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కిషన్‌నాయక్ కోరాడు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

కరీంనగర్ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ముకరంపుర ప్రాంతంలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న కట్టరాంపూర్‌కు చెందిన ఉప్పుల వెంకటరాజం అనే వ్యక్తితో పాటు గృహ యజమాని రిజ్వాన్‌లపై కేసు నమోదు చేశామని కరీంనగర్ వన్‌టౌన్ సీఐ రాంచందర్‌రావు తెలిపారు. ముకరంపుర ప్రాంతంలో వ్యభిచారం నడుస్తోందనే పక్కా సమాచారంతో ఆ గృహంపై దాడి చేయగా నిర్వాహకుడు, అతనికి సహకరించిన ఇంటి యజమానితో పాటు ముగ్గురిని పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడినవారి వద్ద నుంచి 1,100 రూపాయలు, సెల్‌ఫోన్‌లు తదితరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు విచారణ జరుపుతున్నామని సీఐ తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

కరీంనగర్ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను పోలీసులు మంగళవారం బాధితులకు అప్పగించారు. శివరాజ్ అనే వ్యక్తి సెప్టెంబరు 9న బొమ్మకల్‌లో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ టెక్నిలజీతో ఫోన్ హైదరాబాద్‌లో ఉన్నట్లుగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం శివరాజ్‌కు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్ రికవరీలో కీలకంగా పనిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత ఆరు నెలల క్రితం మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న ఇద్దరు బాధితులైన ఎల్ఎండీ కాలనీకి చెందిన పెండ్యాల సుధాకర్, చిగురుమామిడి మండలం ఇందుర్తికి చెందిన అనిల్ కుమార్‌లకు మంగళవారం ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఫోన్‌లను అప్పగించారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే సిఐఈఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

పాన్‌షాపులో చోరీపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని పాన్‌షాపులో చోరీ జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ ఖరీఫ్ రాచర్లగొల్లపల్లి బస్టాండు ప్రాంతంలో పాన్‌షాపు నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నెల 13న రాత్రి తాళం వేసి ఇంటికి వెళ్లి తిరిగి ఈ నెల 14న ఉదయం పాన్ షాపుకు చేరుకున్నాడని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులకొట్టి అందులోని రూ.10 వేల విలువైన సిగరేట్ డబ్బాలు ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. బాధితుడు మహ్మద్ ఖరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

మహిళా యువ క్రికెటర్లకు సువర్ణ అవకాశం

- హెచ్‌సీఏ ఆధ్వర్యంలో అండర్-19 భారత జట్టుకు ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్



కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) యువ మహిళా క్రికెటర్లకు సువర్ణావకాశం కల్పిస్తోంది. భారత అండర్-19 మహిళా క్రికెట్ జట్టులో చోటు కోసం ఈ నెల 15, 16 తేదీల్లో ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇందులో ప్రతిభ చాటిన మహిళా క్రికెటర్లు 2025-26 సీజన్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్వహించే పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొంది. పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళా క్రికెటర్లకు అర్హతలను వెల్లడించింది.

● రిజిస్ట్రేషన్ వివరాలు

- ఈ నెల 15న ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. - మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రయల్స్. - ఈ నెల 16న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు రిజిస్ట్రేషన్, ట్రయల్స్ ప్రక్రియ.

● వేదిక

- హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రయల్స్ నిర్వహిస్తారు.
- జిల్లాల నుంచి హాజరయ్యే క్రీడాకారులు ఈ నెల 15న రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోనట్లైతే ఈనెల 16న నేరుగా హాజరై ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపింది.

● అర్హత

పోటీల్లో పాల్గొనేందుకు 1-9-2006 లేదా ఆ తరువాత జన్మించిన క్రికెటర్లకు మాత్రమే అవకాశం.

● పాటించాల్సిన నిబంధనలు

ఉప్పల్‌లోని స్టేడియం గేట్-1 వద్ద క్రీడాకారులు రిపోర్ట్ చేయాలి. ప్రతీ ఒక్కరు తమ క్రికెట్ కిట్, తెలుపురంగు దుస్తులు వెంట తెచ్చుకోవాలి. గుర్తింపు పత్రాలను తప్పక తీసుకురావాలి. వయస్సు ధ్రువీకరణ పత్రం ఒరిజినల్ డిజిటల్ కాపీతోపాటు ఒక జిరాక్స్ కాపీ, ఒరిజినల్ ఆధార్‌కార్డుతోపాటు ఒక జిరాక్స్ కాపీ, ఒక పాస్‌పోర్టుసైజు ఫొటో వెంట తెచ్చుకోవాలని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.ఆగమ్‌రావు, ఎస్.మురళీధర్‌రావు సూచించారు.



సన్న వరి బోనస్ అందేదెన్నడో..?

- నాలుగు నెలలుగా రైతుల ఎదురుచూపులు
- యాసంగి ధాన్యం బోనస్ బకాయి రూ. 62.6 కోట్లు
- వానాకాలంలో జోరుగా సాగు

కరీంనగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించింది. సాధారణంగా వానాకాలంలో మాత్రమే సన్న రకం వరి రైతులు సాగు చేస్తారు. యాసంగిలో వరి గింజ తయారయ్యే దశలో ఎండలు ముదిరి నీరందక తాలు పోయే అవకాశమున్నందున ఆ సీజన్‌లో సన్న రకాలను సాగు చేసేందుకు ఆసక్తి చూపించరు.

● ఆందోళనలో అన్నదాతలు

వానాకాలంలో సీజన్‌లో రైతులు తాము ఇంటి అవసరాలకు వినియోగించుకోవడానికే కాకుండా మార్కెట్‌లో విక్రయించేందుకు తమ సాగు విస్తీర్ణంలో సుమారు 25 శాతం సన్న వరి రకాలను సాగు చేస్తారు. ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ఈసారి 40 శాతం మేరకు సన్న రకాలను సాగు చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో వానాకాలంలో రైతులు 4.2 లక్షల ఎకరాల్లో సన్న రకాలను సాగు చేశారు. ఎకరాకు కనీసం 20 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తుంది. ఈ మేరకు సుమారు 8.4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకాలను ఈసారి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తున్నది. వర్షాకాలంలో సాగు చేసిన వరి ధాన్యం మిల్లింగ్ సమయంలో నూకగా మారదు. దీంతో మిల్లర్లు ఎక్కువ ధర చెల్లించి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం అందించే బోనస్ ప్రోత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో ఒక్కో క్వింటాల్‌పై 500 రూపాయలు అధికంగా వస్తున్నందున రైతులు పెద్ద ఎత్తున సన్న రకాలను సాగు చేశారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తయి నాలుగునెలలు గడిచినా బోనస్ డబ్బును ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వానాకాలంలో బోనస్ ఇస్తుందా లేదా అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం బోనస్ ఇస్తేనే ప్రైవేట్ మార్కెట్ లో మిల్లర్లు అంతకంటే ఎక్కువ రేటు చెల్లించేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం బోనస్ ఇవ్వక పోతే మిల్లర్లు ఆ బోనస్ డబ్బుల కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేస్తారు. దీంతో రైతులు ఆశించిన విధంగా సన్న వరి రకాలకు ధర పలక దని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం బోనస్ బకాయిల ను చెల్లించడంతో పాటు వానా కాలం బో నస్‌పై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా యాసంగిలో 1,25,224 మెట్రిక్ టన్నుల దిగుబడి

ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో రైతులు ధైర్యం చేసి సన్నరకాల సాగును పెంచి 1,25,224 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించి కొనుగోలు కేంద్రాలకు విక్రయించారు.కరీంనగర్ జిల్లాలో 32,694, పెద్దపల్లి జిల్లాలో 79,345, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8,786, జగిత్యాల జిల్లాలో 4,399 మెట్రిక్ టన్నులల సన్న రకం వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి విక్రయించారు. ఈ ధాన్యానికి సంబంధించిన డబ్బును ప్రభుత్వం ఆయా రైతుల ఖాతాల్లో 15 రోజుల్లోగానే జమ చేసింది. ప్రోత్సాహకంగా ఇస్తామన్న క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్‌ను మాత్రం ఇప్పటికీ చెల్లించలేదు. కరీంన గర్ జిల్లా రైతులకు 16.35 కోట్లు, పెద్దపల్లి జిల్లా రైతులకు 39.67 కోట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు 4.62 కోట్లు, జగిత్యాల జిల్లా రైతులకు 2.21 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉన్నది. జూన్ మొదటి వారంలోగానే యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. నాలుగు నెలలుగా రైతులు బోనస్ డబ్బులు జమ కాక ఇబ్బంది పడుతున్నారు. వాన కాలం సాగు అవసరాలకు ఈ డబ్బు ఉపయోగపడుతుందని రైతులు ఆశించినా ఇప్పటి వరకు ఆ డబ్బును ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ఎప్పుడు విడుదల చేస్తుందనే విషయం కూడా అధికారులు తెలపడం లేదు. నాలుగు నెలలు గడిచినా బోనస్ అందక పోవడంతో అసలు ఆ డబ్బు ఇస్తారా లేదా అనే అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు.

17న రాజన్న కోడెల పంపిణీ

- కలెక్టర్ ఎం. హరిత

వేములవాడ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ తిప్పాపూర్ గోశాలలోని రాజన్న కోడెలను ఈ నెల 17వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. గోశాలలోని 200 జతల కోడెలను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసామని అన్నారు. రాజన్న సిరిసిల్లతో పాటుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులైన రైతులకు అందించాలని స్పష్టం చేసినట్లు తెలిపారు. కోడెలు కావాల్సిన రైతులు జిల్లా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ఐతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు సంబంధిత ధృవపత్రాలతో వివరాలు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని అన్నారు. కోడెలకు కోసం వచ్చే సమయంలో సంబంధిత పత్రాలు వెంట తీసుకు రావాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకుని, కోడెలను తీసుకోని వారు సరైన పత్రాలతో రావాలని కోరారు. రైతులకు అందించిన కోడెలకు జియో ట్యాగింగ్ ఉంటుందని, కోడెలు వెబ్‌సైట్‌లో రెతల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణం పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలు పక్కదారి పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పెన్షనర్ల బకాయిలు చెల్లించే వరకు ఉద్యమం

- రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి

తిమ్మాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తాం అని రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన జీపీఎఫ్, జీఐఎస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తరువాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని వాపోయారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని ఆరోపించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకేశాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16మంది పెన్షనర్లు చనిపోయారని చాలామంది అనారోగ్యంతో హస్పిటల్‌లో డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో దీనావస్థలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకేశాల ప్రభాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గద్దె జగదీశ్వర చారి, కోశాధికారి కనపర్తి దివాకర్, పాలోజు రవీందర్, జాలి మహేందర్‌రెడ్డి, బూరుపల్లి రవీందర్, వీరగోని చంద్ర మౌళి, గోగురామన్న, పెరిక నర్సయ్య, కరుణకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందిస్తున్న రేవా నాయకులు

రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో ద్వితీయ స్థానం

మానకొండూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ప్రహర్షిక రాష్ట్ర స్థాయి సెపక్‌తక్రా పోటీలలో ద్వితీయ స్థానం సాధించింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గోలేటి టౌన్‌షిప్‌లో ఈ నెల 10 నుంచి 12 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో జిల్లా స్థాయి జట్టులో సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఆదర్శ పాఠశాలకు చెందిన ప్రహర్షిక రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మోడల్ సాధించింది. కాగా గురువారం పాఠశాలలో ప్రహర్షికను ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపక బృందం అభినందించారు.



ప్రహర్షిక

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొనగా వేకువజాము నుంచే తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. ఆలయంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని బేతాళుడు, రాముల వారి వద్ద కూడా పూజలు చేశారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకాల పూజలు జరిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు.

రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఉపాధ్యాయుడి ఎంపిక

రాయికల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పరిశోధనా శిక్షణ సంస్థ 'విద్యార్థుల యొక్క విద్యాపరమైన అభివృద్ధిలో కౌన్సెలింగ్ యొక్క పాత్ర' అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించారు. రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధనా పత్రం 'ఒత్తిడి నుంచి విజయం వైపు-సమస్యల నుంచి పరిష్కారాల వైపు' ఎంపికైంది. ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించే సెమినార్‌లో అభయ్‌రాజ్ తన పరిశోధనా పత్రం ప్రదర్శించనున్నారని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు.



అభయ్‌రాజ్

గర్షకుర్తిలో యునిసెఫ్ బృందం పర్యటన



గ్రామస్థులతో మాట్లాడుతున్న జాతీయ యూనిసెఫ్ బృందం

గంగాధర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం గర్షకుర్తిలో మంగళవారం యూనిసెఫ్ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. విద్యాలయాల్లో పరిశుద్ధ్య పద్ధతులు, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల చేతులను సబ్బుతో కడుక్కోవడం వంటి అలవాట్లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులతో పారిశుద్ధ్యం, శుభ్రతపై వివరించారు. తడిపొడి చెత్తను వేరు చేయడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత ఆరోగ్యాన్ని కాపాడుతుందని వివరించారు. బాలింతలు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని అందించాలని అన్నారు. బుధవారం నిర్వహించే గ్లోబల్ హాండ్ వాష్ డే సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మూడు రాష్ట్రాల యూనిసెఫ్ ఇన్‌చార్జి వెంకటేశ్, తెలంగాణ ఇన్‌చార్జి ఫణీకుమార్, జిల్లా ఎస్‌బీఎం కోఆర్డినేటర్ రమేష్‌వేణుప్రసాద్, ఎంపీడీవో రాము, ఎంపీవో గౌరీ రమేష్, కార్యదర్శులు, వీవోలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజన్న కోడెల గడ్డి మాయం

వేములవాడ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాజన్న కోడెల కోసం భక్తులు వందల కిలోమీటర్ల నుంచి తీసుకువచ్చిన ఎండు గడ్డి కట్టలను కొంత మంది స్థానికులు గుట్టుచప్పుడు కాకుండా మాయం చేస్తున్నారు. దక్షిణకాశీగా ప్రసిద్ధి గాంచిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి కోడెలకు రైతులు భక్తితో ఎండు గడ్డి కట్టలను విరాళంగా అందజేస్తారు. అలా వచ్చిన ఎండు గడ్డి కట్టలను మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామ శివారులో ఆలయాధికారులు నిల్వ చేశారు. అయితే నిల్వ చేసిన గడ్డి పక్కదారి పట్టకుండా ఆలయాధికారులు చర్యలు చేపట్టలేదు. దీంతో అనుపురం, నాంపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు రాజన్న కోడెల ఎండు గడ్డి కట్టలను మాయం చేస్తున్నారనే ఆరోపణలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారింది. అంతే కాకుండా నిల్వ చేసిన గడ్డికట్టలపైకి ప్రైవేటు జీవాలను వదిలేసి వెళుతున్నారని తెలుస్తోంది. దీంతో రాజన్న కోడెల ఎండు గడ్డి కట్టలు పక్కదారి పట్టకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



నాంపల్లిలో నిల్వ చేసిన వరి గడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో కలిసి రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనుల తీరుతెన్నుల గురించి, కలికోట సూరమ్మ రిజర్వాయరు నిర్మాణ పనులపై చర్చించినట్లు తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఆస్తి తీసుకుని అన్నం పెట్టడం లేదు

● పోలీస్‌స్టేషన్‌లో కొడుకుపై తల్లిదండ్రుల ఫిర్యాదు

హుజూరాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని తీసుకొని వృద్ధాప్యంలో అన్నం పెట్టకపోవడంతో కొడుకుపై వృద్ధ దంపతులు మంగళవారం హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గుర్రాల రాజిరెడ్డి-ప్రమీల దంపతులు వృద్ధాప్యంలో ఉన్నారు. వీరికి ఒక కొడుకు, కూతురు ఉండగా, వారికి వివాహం జరిపించారు. రాజిరెడ్డి తనకున్న సుమారు ఐదెకరాల భూమిని కొడుకు మహేందర్‌రెడ్డిపై రిజిస్ట్రేషన్ చేశారు. కొన్ని రోజులు తల్లిదండ్రులను సక్రమంగా చూసుకున్న కొడుకు, కోడలు ఇటీవల పట్టించుకోవడం మానేశారు. ప్రస్తుతం రాజిరెడ్డి, ప్రమీలలు వృద్ధాప్యంలో ఉండగా, ఆరోగ్యం సహకరించడం లేదు. నెలకు రూ. 2వేల పింఛన్ రావడంతో దానిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కొడుకు, కోడలు పట్టించుకోకపోవడంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దీనిపై టౌన్ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ కొడుకు మహేందర్‌రెడ్డిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, తల్లిదండ్రులను చూసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



హుజూరాబాద్‌లో పోలీస్‌స్టేషన్ వద్ద రాజిరెడ్డి-ప్రమీల వృద్ధ దంపతులు

కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో మంగళవారం వేకువజామున వర్షం కురిసింది. మండల కేంద్రాలతో పాటు రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, పదిర, హరిదాస్‌నగర్, రంగంపేట, తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసిపోయింది. ధాన్యపు కుప్పలపై కప్పిన కవర్లలో నిలిచిన వర్షపు నీరును రైతులు తొలగించారు. తడిసిన ధాన్యాన్ని వేరు చేసి ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడ్డారు. కొనుగోళ్లను వేగవంతం చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



రాచర్లబొప్పాపూర్‌లో తడిసిన ధాన్యం

రాజీవ్ రహదారిపై వెలుగని సెంట్రల్ లైటింగ్

● చాలా చోట్ల పనిచేయని లైట్లు ● రాత్రివేళ ఇబ్బందులు పడుతున్న ప్రజలు

తిమ్మాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్-హైదారాబాద్ వెళ్లే రాజీవ్ రహదారిపై అలుగునూర్ నుంచి మహాత్మానగర్ వరకు సుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పనిచేయడం లేదు. సెంట్రల్ లైటింగ్ పూర్తి స్థాయిలో వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఈ రహధారి వెంబడి ప్రయాణించేందుకు వాహణాదారులు ఇబ్బంది పడుతున్నారు. సోమవారం రాత్రి కూడా అలుగునూర్ నుంచి టోల్‌గేట్ హోటల్ వరకు దాదాపు 30 పోల్స్‌కు సంబంధించిన సెంట్రల్ లైటింగ్ వెలగ లేదు. ఎప్పుడూ రద్దీగా ఉండే రాజీవ్ రహదారి వెంట నిత్యం వందల సంఖ్యలో వివిధ రకాల వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. రోడ్డుపై ఉన్న వివిధ గ్రామాల ప్రజలు రోడ్డు వెంట నడవాలన్నా భయపడుతున్నారు. అతివేగంగా రహదారిపై నుంచి వచ్చే వాహనాలతో చీకట్లో ఎక్కడ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ చీకట్లో సరిగా దారి తెలియక, మూల మలుపులు కూడా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో, ముందు ఏ వాహనం ఆగి ఉందో తెలియని పరిస్థితి మధ్య వాహనదారులు వాహనాలు నడుపుతున్నారు. చీకట్లో రోడ్డు ప్రమాదాలు జరిగిన రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో పోలీసులు కూడా తమ ఫోన్‌లలో లైట్ వేసి ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సుడా పరిధిలో రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పూర్తి స్థాయిలో పనిచేసేవిధంగా మరమ్మతులు చేయాలని రోడ్డు వెంట ఉన్న గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



అలుగునూర్ వద్ద రాజీవ్ రహదారిపై వెలగని లైటింగ్

19న ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖోఖో జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (పెద్దపల్లి మినహా) సీనియర్స్ మహిళలు, పురుషుల ఖోఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వై.మహేందర్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో 17 సంవత్సరాలు నిండిన పురుషులు, 15 సంవత్సరాలు నిండిన మహిళలు అర్హులని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను పెద్దపల్లిలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపిక చేయనున్నారు.

శ్రీరాంసాగర్‌కు స్వల్పంగా తగ్గిన వరద

● 8 గేట్ల ద్వారా 25 వేల క్యూసెక్కులు దిగువకు

జగిత్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రావడం మంగళవారం స్వల్పంగా తగ్గింది. ఎగువ ప్రాంతం నుంచి 22,290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా కాకతీయ కాలువ, సరస్వతి కాలువ, మిషన్ భగీరథ, వరద కాలువ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 22,290 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాకతీయ కాలువకు 5,000, సరస్వతీ కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 3,000 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 709 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది. ఈ యేడాది జూన్ 1వ నుంచి 869.039 టీఎంసీల నీరు వచ్చింది.

గంజాయి పట్టివేత

మేడిపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మేడిపల్లిలో గంజాయితో తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన బద్దం నాగరాజు(26) అనే వ్యక్తి మేడిపల్లిలో అనుమానస్పదంగా తిరుగుతూ పోలీసులకు కనిపించాడు, అనుమానంతో అతన్ని తనిఖీ చేయడా అట్టి వ్యక్తి వద్ద 200 గ్రాముల గంజాయి దొరికింది. అతన్ని పట్టుకొని కేసునమోదు చేశారు. గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందిచాలని కోరారు. గంజాయి రవాణ చేసిన వారికి సహకరించినా అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్సై శ్రీధర్‌రెడ్డి ని, కానిస్టేబుల్ నాగరాజు ను ఎస్పీ అశోక్‌కుమార్, డిఎస్పీ రాములు, సిఐ సురేబాబు అబినందించారు.

ఆర్థిక సహాయం

జగిత్యాల అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన జగిత్యాల పట్టణానికి చెందిన మచ్చ గంగారాం కుటుంబ సభ్యులకు మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జగిత్యాల పట్టణంలోని టవర్ రోడ్‌లో హోటల్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్న గంగారాం గత బుధవారం గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక సహాయం అందించినట్లు మార్కండేయ యువజన సేవా సమితి వ్యవస్థాపకులు ఆకుబత్తిని శ్రీనివాస్ తెలిపారు.

పెరికసంఘం అధ్యక్షుడి ఎన్నికపై హర్షం

జగిత్యాలరూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పెరిక కులసంఘం అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ గటిక విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ ఎన్నిక పట్ల జగిత్యాల జిల్లా పెరికసంఘం అధ్యక్షుడు బొడ్డు బుచ్చన్న, నాయకులు బొడ్డు లక్ష్మణ్, అంకతి గంగాధర్, దమ్మనిబాలముకుందం, భూసి గంగాసాగర్, ఇట్నేని రమేష్, లక్ష్మణ్, బొడ్డుపెద్దగంగారాం, కట్టరాజేందర్, మొగిలి, కులపెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

సంతకాల సేకరణ

మల్లాపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఓట్ల దొంగతనాన్ని ఆపాలని భారత ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరితో అధికారంలోకి వచ్చిందిన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏలేటి అంజన్న, నల్ల శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, బద్దం శేఖర్, సోమ నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువు

●రీచుల్లో లభించక లబ్ధిదారుల పరేషాన్ ● అర్ధాంతరంగా నిలిచిపోతున్న ఇళ్ల నిర్మాణాలు

కథలాపూర్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లబ్ధిదారులను వేధిస్తోంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేసుకోడానికి వీలు కల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇండ్లు నిర్మించు కుంటున్న లబ్ధిదారులకు ఇసుక లభించకపోవడంతో నానా వెతలు పడుతున్నారు. దీంతో ఇళ్ల నిర్మాణాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. మండలంలో మంజూరు చేసిన ఇసుక రీచుల్లో ఇసుక లేదని అధికారులు చెబుతుండడంతో అధిక ధరలు వెచ్చించి ఇసుకను కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపురించిందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.



భూషణరావుపేటలో అర్ధాంతరంగా నిలిచిన ఇందిరమ్మ ఇల్లు

● అనుమతులకు అధికారుల నిరాకరణ

మండలంలో ఇందిరమ్మ ఇండ్లు 425 మంజూరు కాగా 88 మంది ఇండ్లు నిర్మించుకోమంటూ అధికారులకు రాత పూర్వకంగా రాసి ఇచ్చారు. 337కు గాను 262 ఇండ్లకు ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఏఈ కలిసి మార్క్‌వుట్ ఇచ్చారు. ఇందులో 142 బేస్‌మెంట్ స్థాయి, 35 లెంటల్ లెవల్, 25 ఇండ్లు స్లాబ్ లెవల్‌లో పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులకు స్థానిక పంచాయతీ కార్యదర్శితో లబ్ధిదారులు మంజూరు పత్రాలు జతచేసి ఇసుకు అవసరమని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనికిగాను తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇసుకకు అనుమతులు మంజూరు చేస్తారు. తక్కళ్ళపల్లి, సిరికొండ శివారులోని పెద్దవాగులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ నుంచి ఇసుకను తీసుకోడానికి అనుమతులు ఇచ్చారు. అయితే ఇదే అదనుగా కొందరు ట్రాక్టర్ యజమానులు అనుమతి ఇచ్చిన వాటికి మించి ఇసుకను తోడుకోవడంతో వివాదాస్పదమైంది. ప్రభుత్వం సూచించిన ప్రదేశాల్లో ఇసుక లేకుండా పోవడంతో ప్రస్తుతం ఇళ్ల నిర్మాణ పనుల కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారింది. ఇసుక కోసం దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక ఇవ్వలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ క్రమంలో ఇసుక కోసం నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రీచుల్లో ఇసుక లభ్యం కావడం లేదు

-వినోద్, తహసీల్దార్



మైనింగ్ అధికారులు గుర్తించిన ప్రదేశాల్లో వెయ్యి క్యూబిక్ మీటర్ల మేర ఇసుకను తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఆ పరిమితి పూర్తి కావడంతో కొత్తగా ఇసుక రీచులను గుర్తించాల్సి ఉంది. సంబంధిత అధికారులతో కలిసి దూలూరు, బొమ్మెన శివారులో కొన్ని ప్రదేశాలను చూశాము. అక్కడ ఇసుక ఇండ్లకు పనికి రాదని నిర్ధారించారు. అందువల్లే ఇసుక కోసం వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచాల్సి వస్తోంది.

‘విద్యార్థులు ఒత్తిడిని జయించాలి’

జగిత్యాల అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): చదువుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా చూసుకోవాలని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ డింపుల్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ ఒత్తిడి లేకుండా చదువుకోవాలని, మానసికంగా సంసిద్ధంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటిని దరిచేరకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ అర్చన, పాఠశాల హెచ్‌ఎం యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్ పాల్గొన్నారు.

‘రాజన్న ఆలయ అభివృద్ధిని బీజేపీ స్వాగతిస్తుంది’



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

భీమారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయ దేవాలయ అభివృద్ధిని బీజేపీ ఆహ్వానిస్తోందని భీమారం మండల బీజేపీ అధ్యక్షుడు నాగం శివకుమార్ అనాన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేము లవాడ రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా దర్శనాలను నిలిపివేస్తూ, ఏకాంత సేవలు చేస్తూ ఆర్జిత సేవలను భీమన్న ఆలయంలో భక్తులకు దర్శనం కల్పించడం సరి కాదన్నారు. భారతీయ పార్టీ చేసిన ఆందోళన, ఎంపీ బండి సంజయ్ సూచనలను తీసుకుని హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా భక్తులకు దర్శనాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ హిందువుల మనోభావాలు, భక్తుల నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ ఆటంకం కాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్ రెడ్డి, ధర్మారెడ్డి, తిరుపతి, పల్లి వంశీ, గడ్డం పవన్ తదితరులు పాల్గొన్నారు.

●కథలాపూర్: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రభుత్వం ఆర్జిత సేవలు ప్రారంభిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధిని తాము అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని తాము నిరసన వ్యక్తం చేశామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సూచనలు పాటిస్తూ ఆర్జిత సేవలకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యుడు కథలాపూర్ మహేశ్, ప్రధాన కార్యదర్శి గడ్డం జీవన్‌రెడ్డి, కాశోజీ ప్రతాప్, కంటె రాజం, భూమేశ్ తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

మేడిపల్లి, అక్టోబరు 14: మేడిపల్లి ఎంపీడీవోగా పని చేసి బదిలీ పై వెళ్తున్న పద్మావతిని పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో నీరజ, సూపరింటెండెంట్ ఖయ్యూమ్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, రవిందర్, వాజిద్, ఇషాక్, అదిరెడ్డి, షబాన, మహేందర్, ప్రశాంత్, అర్చన సంతోష్, మౌనిక, లక్ష్మణ్, సురేష్ పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

కోరుట్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శ్రీ సుల్తాన చాంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ వారు విలువైన పుస్తకాలను మంగళవారం అందించారు. ట్రస్ట్ సభ్యులు రూ. 3.87లక్షల విలువగల 954 విద్యార్థుల సౌకార్థం అందించారు. కామర్స్, బిజినెస్ మేనేజ్ మెంట్, కెమిస్ట్రీ, హింది జియాలజీ, జియోగ్రఫీ, ఎన్విరాన్మెంటల్ వంటి ప్రదానాంశాలతో కూడిన 954 పుస్తకాలను ట్రస్ట్ చైర్మెన్ జీడీ చౌదరి అందించారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

మెట్‌పల్లిటౌన్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతదారుడైన ఎన్పిడిసిఎల్ ఉద్యోగి రంగు రవీందర్ ఆరు నెలల క్రితం మృతి చెందగా మంగళవారం బ్యాంక్ మేనేజర్ పి.నవీన్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన పది లక్షల విలువ గల చెక్కును మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నవీన్ మాట్లాడుతూ మృతుడికి బ్యాంక్‌లో సాలరీ ప్యాకేజ్ అకౌంటు ఉన్నందున ఇన్సూరెన్స్ కింద పది లక్షల రూపాయలు చెక్కును అతని భార్యకు అందజేసినట్లు తెలిపారు.

చనిపోయాడనుకొని అంత్యక్రియలకు ఏర్పాట్లు

-స్నానం చేయిస్తుండగా వ్యక్తిలో కదలికలు

వెల్గటూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలో తనుగుల శ్రీనివాస్(45) అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు శరీరం సహరించకపోవడంతో మంగళవారం చనిపోయాడనుకొని కుటుంబీకులు అంత్యక్రియలకు అంతా సిద్ధం చేశారు. బంధువులు, మిత్రులు అందరూ అంతిమ సంస్కారాలకు హాజరయ్యేందుకు వచ్చారు. శ్రీనివాస్‌కు స్నానం చేయిస్తున్న సమయంలో శరీరంలో కదలికలు గమనించి అంత్యక్రియలను నిలిపివేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తనుగుల శ్రీనివాస్(45) కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. సమస్య తీవ్రం కావడంతో కుటుంబీకులు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. కాగా అక్కడ చికిత్సకు శ్రీనివాస్ శరీరం సహకరించకపోవడంతో చేసేదేమీ లేక మూడు రోజుల క్రితం శ్రీనివాస్‌ను ఇంటికి తీసుకు వచ్చారు. కాగా మంగళవారం మధ్యాహ్నం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందాడనుకొని అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. చనిపోయాడనుకున్న శ్రీనివాస్ శరీరంలో కదలికలు రావడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

సంస్కారంతో కూడిన చదువు భవిష్యత్తుకు పునాది

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 14 (ఆంధ్ర జ్యోతి): సంస్కారంతో కూడిన చదువు విద్యార్థుల భవిష్యత్‌కు పునాది అని జగిత్యాల జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేష్ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ శక్తి మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణంలోని సాంఘిక గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ- బాగా చదవడం వల్ల ఉన్నత శిఖరాలని అధిరోహిస్తారని అన్నారు. ప్రధానంగా విద్యార్థులు సోషల్ మీడియాకు, ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. క్రమ శిక్షణతో కూ-డిన చదువును నేర్చుకోవాలని అలా చేయడం వలన తమ జీవితంలో లక్ష్యం చేరుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సైకాలజిస్ట్ గౌతమ్ బాలికలకు మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు. కార్యక్రమంలో సిడిపిఓ మమత, పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

పెగడపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలో బుధవారం నుంచి నవంబరు 14 వరకు గ్రామాలలో గాలి కుంటు నివారణ టీకాలకై శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ హేమలత తెలిపారు. 15న పెగడపల్లిలో, 16న ఏడుమోటలపల్లిలో, 17న లింగాపూర్‌లో, 18న శాలపల్లి, 21న దీకొండ, 22న ల్యాగలమర్రి, 23న రామబద్రునిపల్లి, 24న ఎల్లాపూర్, 25న రాజారాంపల్లి, 27న రాంనగర్, 28న నంచర్ల, 29న వెంగలాయిపేట, 30న పుల్లయ్యపల్లి, 31న కొండయ్యపల్లి గ్రామాలలో టీకాల శిబిరాలు నిర్వహించన్నుట్లు తెలిపారు. నవంబరు1న బతికెపల్లిలో, 3న సుద్దపల్లిలో, 4న దోమలకుంటలో, 5న ఆరవెల్లిలో, 6,7న మద్దుల పల్లిలో, 8న అయిత్‌పల్లిలో, 10న నందగిరిలో, 11న కీచులాటపల్లిలో, 12న నామాపూర్‌లో, 13న మ్యాకవెంకయ్యపల్లిలో, 14న నార్సింహునిపేటలో టీకాలు వేసే శిబిరాలు నిర్వహించనున్నట్లు రైతులు, పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హేమలత కోరారు.

టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడికి సన్మానం

ఇబ్రహీంపట్నం, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన లోక రమణారెడ్డిని మంగళవారం మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి చేపట్టడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాస మురళి, దేశబోయిని మల్లేష్, రాజేశుని నారాయణ,రాజేషుని రాజ్ కుమార్, బోడ వెంకటేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు

చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని ఇస్తున్న బీజేపీ నాయకులు

ధర్మపురి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని తమ్మల్లకుంట, చింతామణి చెరువు చుట్టు ఉన్న పరిసరాలను రక్షించాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ మామిళ్ల శ్రీనివాస్‌రావుకు మంగళవారం బీజేపీ ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని కాశెట్టివాడ, బోయవాడ, తోట్లవాడ, తెనుగువాడ, ఎస్సీ కాలనీల భూగర్భ జలాల పెంపునకు చింతామణి చెరువు, తమ్మల్లకుంట ఎంతో ఉపయోగంగా ఉందని తెలిపారు. తమ్మల్లకుంట, చింతామణి చెరువు పరిసరాలు పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగి, ప్లాస్టిక్ కవర్లతో నీరు కలుషితం అవుతుందని ఆయన అన్నారు. . ధర్మపురి పట్టణంలోని గాంధీ అలాగే వాకింగ్ చేయడం కోసం వేసిన వాకింగ్ ట్రాక్ పైకి పెరిగిన పిచ్చి మొక్కల వల్ల వాకింగ్ చేసే వ్యక్తులకు ఇబ్బందిగా మారిందని ఆయన పేర్కొన్నారు. తమ్మల్లకుంట వెనుక భాగంలో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతూ, పందులు, దోమలతో పరిసరాలన్ని అపరిశుభ్రంగా మారిపోయాయని ఆయన వివరించారు.

కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమన్‌దాస్ సత్యనారాయణ, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, పల్లెర్ల సురేందర్, బాకి అనిల్, సుంకు మదుసూధన్, మండలోజు సూరజ్, ఆనందాస్ నవీన్, కాశెట్టి హరీష్, బత్తిని రాజయ్య, కలకోట రాజు, అనుమండ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ధర్మపురి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (బాలికల)కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎం. అఖిల్ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 14 న జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో విద్యార్థి అఖిల్ 14 సంవత్సరాల కబడ్డీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల విద్యార్థి అఖిల్‌ను హెచ్‌ఎం కొలిచాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజశేఖర్ అభినందించారు.

బాలిక చికిత్సకు ఆర్థికసహాయం


ధర్మపురి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని చిన్ననక్కలపేట గ్రామానికి చెందిన నిరుపేద బాలిక నల్ల ఇందు వైద్య చికిత్స కోసం సోషల్ మీడియా మిత్ర బృందం, వారియర్స్ యూత్ సభ్యులు మంగళవారం రూ.1,32,000 ఆర్థికసాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల శేఖర్-వసంత దంపతులకు కొడుకు, కూతరు ఉన్నారు. కొడుకు సన్నీ సెకిల్ అనే వ్యాధి సమస్యతో ఇటీవల మృతి చెందాడు. కూతురు ఇందు అదే సమస్యతో బాధపడుతుంది. సోషల్ మీడియా మిత్ర బృందం సభ్యుల ద్వారా వచ్చిన రూ 1,32,000 బాలిక కుటుంబ సభ్యులకు అందించారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

మెట్‌పల్లిటౌన్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆర్డీఓ నక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక మనోహర్ గార్డెన్‌లో జ్ఞానోదయ డిగ్రీ, పిజీ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడు కల్లో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు కష్టపడితేనె 60 సంవత్సరాల భవిష్యత్తు ఆనందంగా ఉంటుందని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్, రవి పాల్గొన్నారు.

డిజిటల్ లిటరసీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

కోరుట్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విద్యార్థులకు డిజిటల్ లిటరసీపై అవగాహన పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని జిల్లా విద్యాధికారి రాములు సూచించారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని బాలికల పాఠశాలలో కోరుట్ల, మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలకు ఫిజిక్స్ ఉపాధ్యాయులకు డిజిటల్ లిటరసీపై జరుగుతున్న శిక్షణను జిల్లా విద్యాధికారి రాములు పరిశీలించి పలు సూచనలను సలహాలను అందించారు. తప్పనిసరిగా విద్యార్థులకు కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయలు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ అధికారి రాజేష్, కోరుట్ల మండల విద్యాధికారి నరేశం, ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి మధు, ప్రదానోపోధ్యాయుడు గంగాధర్, రిసోర్స్ పర్సన్స్ రాజ్‌కుమార్, నాగరాజు, సంతోష్, సిఆర్‌పీలు గంగాధర్, జ్యోతిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాములు

తీరనున్న ఎంపీడీవోల కొరత

(ఐదో పేజీ తరువాయి)

ఉండడంతో నియామక పత్రాలను జడ్పీ సిబ్బందే రెండు రోజుల క్రితం అక్క డికి వెళ్లి తీసుకువచ్చారు. అయితే ఇందులో ఇరువురి నియామక పత్రాలు, జాయినింగ్ రిపోర్టులు జడ్పీ సిబ్బంది తీసుకొని రాలేదని తెలిసింది. వారివురు ప్రస్తుతం ఇతర డిపార్ట్‌మెంట్‌లలో పని చేస్తుండడం వల్ల, సంబంధిత శాఖలో వారు రిలీవ్ కాకపోవడంతో తాత్కాలికంగా పత్రాలు అందనట్లు జడ్పీ వర్గాలు అం టున్నాయి. కొత్తగా ఎంపికయిన ఎంపీడీవోలు శిక్షణ పూర్తయిన అనంతరం విధుల్లో చేరనున్నారు.

వేరుశనగ సాగుపై అవగాహన



రైతు నేస్తంలో పాల్గొన్న డీఏవో భాస్కర్ రైతులు

కొడిమ్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రలోని రైతు వేదిక, పూడూర్, తిర్మలాపూర్ రైతు వేదికలలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు వేరు శనగ సాగుపై రైతులకు అవగాహన కలిపించారు. పూడూర్ గ్రామ రైతు వేదికలో డీఏవో భాస్కర్ పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాలికుంటు వ్యాధి నివారణ చర్యలను గురించి రైతులకు అవగాహన కలిపించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పూడూర్ మాజీ సర్పంచు రాంరెడ్డి మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా జిల్లా కేంద్రమైన జగిత్యాలలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పూడూర్ సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల వీఏవోలు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలు వరి పొలాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆలస్యంగా నాట్లు వేసుకున్న పొలాలలో ప్రస్తుతం ఎండు తెగులు గమనించడం జరిగింది. నివారణ కోసం రైతులు ప్లాంటోమైసిన్ ప్లస్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందుని 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసికోవాలని తెలిపారు. అదేవిధంగా తరువాత పలుపోసుకునే దశలో కనిపించె కంకి నల్లి, కాటుక తెగులు నివారణకు స్పైరోమేసిఫ్ 200 ఎంఎల్+ ప్రొపైకానాజోల్100 ఎంఎల్ ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

దోమపోటు నివారణపై రైతులు దృష్టి సారించాలి

కోరుట్ల రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వరి పంట సాగులో దోమపోటునివారణపై రైతులు చర్యలు చెపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి నరేష్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం కోరుట్ల ముస్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేతంను రైతలతో కలిసి నరేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రైతులకు పలు సూచనలు సలహాలను అందించారు. వాతవరణ మార్పులలో వరి పంటకు దోమ కాటు ముప్పు పెరుగుతుందని దాని నివారణపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో కూడిన మోఘావృతగా వాతవరణం వరసగా మారడం వల్ల దోమలు వేగంగా వృద్ధి చెందుతయాని తెలిపారు. రైతులు ప్రది రోజు తమ వరి పోలాలను నిశితంగా పర్యవేక్షించడం అత్యవసరమని సూచించారు. దోమ పోటు నివారణకు ఎస్సెట్ లేదా ఎదిప్రోల్ పైమెట్రోజైన్ లేదా ఇమిడాక్లోప్రిడ్ లేదా డైనోటెపురాన్ మందులను సరైన మోతాదులో పిచకారి చేయ్యడం ద్వార పంటను దోమల బారీ నుండి పోలంను కాపాడు కోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



పతకాలతో క్రీడాకారులు

జగిత్యాల అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ఐ కరాటే పోటీల్లో జగిత్యాల జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. అండర్ 14, 17 బాలురు, బాలికల విభాగంలో గోదావరిఖని ఆర్‌సి క్లబ్‌లో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో 7గురు గోల్డ్‌మెడల్స్ సాధించగా, 12మంది సిల్వర్ మెడల్స్, 10 బ్రాంచ్ మెడల్స్ సాధించారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జగిత్యాల జిల్లా ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ చక్రధర్‌రావు అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు లింగయ్య, ఆరుముళ్ల పవన్, శ్రీనివాస్, నరేష్, ఆకాష్, తదితరులున్నారు.

వాలీబాల్‌లో విద్యార్థుల ప్రతిభ

కొడిమ్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నమిలికొండ ఉన్నత పాఠశాలకు చెందిన విలసాగరం రంజిత్, ఎస్. జెస్సీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కొడిమ్యాల ఎంఈవో ఎ. శ్రీనివాస్, పీడీ శివకృష్ణ తెలిపారు. మంగళవారం ఎంఈవో మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న రంజిత్, 9వ తరగతి చదువుతున్న జెస్సీ అండర్ 17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ చూపారన్నారు. ఈ నెల 16 నుండి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ ఇద్దరు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇద్దరు విద్యార్థులను ఎంఈవో శ్రీనివాస్, పీడీ శివకృష్ణ, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి అభినందించారు.

తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

మెట్‌పల్లి రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన పూసాల నరేంద్రర్ పది నెలల క్రితం పది నెలల క్రితం తప్పిన పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యకలు పోలీసులు అప్పగించారు. మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 2024 డిసెంబర్ 26న హైదరాబాద్‌లోని బోడిప్పలోని వివాహ కార్యక్రమానికి పూసాల నరేందర్ భార్య పిల్లలతో కలిసి వెళ్లారు. గత కొంత కాలం నుంచి మానసిక పరిస్థితి సరిగా లేని నరేందర్ వివాహ కార్యక్రమంలో తప్పిపోయాడు. అదే సమయంలో నరేందర్ కోసం కుటుంబ సభ్యులు వెతికి ఎంతకు అచూకి లభించలేక పోవాడంతో బోడిప్పల్ పోలీసు స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. తప్పిన పోయిన తరువాత రోడ్డు ప్రమాదంలో నరేంద్రర్ కాలు విరిగి బాధ పడుతుండగా రంగారెడ్డి జిల్లాలోని మానవ సేవా అనాథ్రమం వారు చేరదీశారు. కొద్దిరోజుల తరువాత నరేందర్ మానసికంగా కుదటపడిన తరువాత తెలిపిన వివరాలను ఆశ్రమం వారు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కుటుంబ సభ్యులు ఆశ్రమంకు వెళ్లగా రంగారెడ్డి జిల్లా మంచాల పోలీసుస్టేషన్‌లో నరేందర్‌ను భార్య లతకు అప్పగించారు.

సీపీఆర్‌పై అవగాహన

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ వారోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని లింగంపేట బస్తీ ఆసుపత్రిలో సిపిఆర్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని లింగంపేట బస్తీ ధవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్థులకు సిపిఆర్‌పై అవగాహన సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పాటి అవగాహనతో గుంచె నొప్పి వచ్చిన వారికి కాపాడి సమీపంలోని ఆసుపత్రికి తీసుకు వెళ్ళవచ్చని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జారుఖువా, గ్రామస్థులు పాల్గొన్నారు.